ఓం గం గణపతయే నమో నమః


నెహ్రూనగర్‌లో గణపతికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, రామకృష్ణ పూజలు

గణేశ్‌ ఉత్సవాల్లో భాగంగా అంబర్‌పేట, ముషీరాబాద్‌ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద ఆదివారం అన్నదానాలు కొనసాగాయి. గణనాథులకు విశేష పూజలు నిర్వహించి తదనంతరం నిమజ్జనాలకు సమీపంలోని చెరువులకు తరలించారు. ఈ సందర్భంగా భక్తులు నిర్వహించిన కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

–అంబర్‌పేట, ముషీరాబాద్‌ జోన్‌ బృందం

‘గణపతి హోమం’

గరిక పూజ చేస్తున్న వేదపండితులు


గణపతి హోమం నిర్వహిస్తున్న రాఘవశర్మ


నల్లకుంట: వినాయక చవితి ఉత్సవాల్లో తొమ్మిదో రోజు (ఆదివారం) న్యూ నల్లకుంట బ్రాహ్మణ హాస్టల్‌ వీధిలోని శ్రీవీరాంజనేయ గణపతి ఆలయంలో గరిక పూజలు చేశారు. అలాగే ఉదయం ఆలయ ప్రాంగణంలో అర్చక స్వామి రాఘవ శర్మ మంత్రోచ్చరణల నడుమ గణపతి హోమం నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.



ట్యాంక్‌బండ్‌లో గణపతిని నిమజ్జనం చేయడానికి వచ్చిన ఓ కుటుంబం


పత్రపూజ దీపాలంకరణలో శ్రీలక్ష్మీగణపతి


మోతీమార్కెట్‌ గణేశ్‌ మండపంలో హారతి ఇస్తున్న భక్తులు


బాగ్‌లింగంపల్లిలోని గణనాథుడి విగ్రహం వద్ద కార్పొరేటర్‌ రవిచారి


నింబోలిఅడ్డలో గణపతికి పూజలు చేసిన బీజేపీ నేతలు మాధవీలత, కేసరి నర్సింగ్‌యాదవ్‌


చిక్కడపల్లిలోని నిమజ్జనానికి సిద్ధమవుతున్న గణపయ


బాగ్‌అంబర్‌పేట శ్రీషిరిడీ సాయిబాబా ఆలయం వద్ద అన్నదానం


గణేష్‌నగర్‌ భారీ గణపతికి పూజలో చేస్తున్న ఈస్ట్‌జోన్‌ అడిషన్‌ డీసీపీ నర్సయ్య, మాజీ కార్పొరేటర్‌ వి.శ్రీనివాస్‌రెడ్డి


ఈస్ట్‌ ఎంసీహెచ్‌కాలనీలో పూజలో బీజేపీ అసెంబ్లీ కోకన్వీనర్‌ నవీన్‌గౌడ్‌


ఎస్సార్టీ క్వార్టర్స్‌లోని శ్రీగజానంద్‌ భక్త సమాజ్‌ మండపంలో కార్పొరేటర్‌ పావని


రాంనగర్‌లో పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్‌ నేత నాగేష్‌ముదిరాజ్‌


ఓంగణేష్‌ యువ మండలిలో పూజలు చేస్తున్న ఓంకార సత్సంగ గురువు డా. చిక్కా దేవదాసు


అన్నదానంలో హెల్పింగ్‌ హ్యాండ్స్‌ డైరెక్టర్‌ ప్రవీణ్‌


భక్తులకు అన్నదానం చేస్తున్న వివేక్‌నగర్‌ ఫ్రెండ్స్‌ యూత్‌ అసోసియేషన్‌ సభ్యులు


జైగణేశ్‌ వెల్ఫేర్‌ అసోసియేషన్‌ మండపంలో జరిగిన పూజలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌


జవహర్‌నగర్‌ దీపకళ ఫ్రెండ్‌ అసోసియేషన్‌ మండపంలో ఎమ్మెల్యే ముఠాగోపాల్‌


శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో స్వామివారికి ఫలపంచామృత అభిషేకం

ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్‌ ఆంక్షలు

సుభాష్‌నగర్‌: వినాయక విగ్రహాల నిమజ్జనంలో భాగంగా రెండు రోజుల పాటు ట్రాఫిక్‌ ఆంక్షలు విధించిందినట్లు జీడిమెట్ల ట్రాఫిక్‌ సీఐ శ్రీనివాస్‌ తెలిపారు. సూరారం లింగా చెరువులో గణేశ్‌ నిమజ్జన నేపథ్యంలో నర్సాపూర్‌ రాష్ట రహదారిలోని సూరారం చౌరస్తా, బహదూర్‌పల్లి వద్ద వాహనాలను డైవర్ట్‌ చేయనున్నారు. గండిమైసమ్మ నుంచి వచ్చేవారు బహదూర్‌పల్లి జంక్షన్‌ నుంచి దూలపల్లి గ్రామం, జీడిమెట్ల ఈటీఎల్‌ మీదుగా బాలానగర్‌కు వెళ్లాల్సి ఉంటుందన్నారు. బాలానగర్‌ నుంచి వచ్చే వాహనదారులు సూరారం చౌరస్తా నుంచి భౌరంపేట్‌ స్నేక్‌ పార్కు మీదుగా రాకపోకలు సాగించాల్సి ఉంటుందని జీడిమెట్ల సీఐ పేర్కొన్నారు.

హెబ్రోన్‌ చర్చిలో ప్రశాంతంగా ప్రార్థనలు

చిక్కడపల్లి: గోల్కొండ క్రాస్‌ రోడ్స్‌లోని బ్రదర్‌ భక్తసింగ్‌ స్థాపించిన ప్రతిష్ఠాత్మక హెబ్రోన్‌ చర్చిలో ఆదివారం ప్రార్థనలు ప్రముఖ దైవ సేవకులు బ్రదర్‌ జోసెఫ్‌ కురియన్‌ ప్రశాంతంగా జరిగినట్లు వై.జాన్‌సుబ్బారెడ్డి, బ్రదర్‌ సి.హెచ్‌.శ్యామూల్‌, బ్రదర్‌ ఎఫ్‌సీఎస్‌ పీటర్‌ తెలిపారు. హెబ్రోన్‌ చర్చికి, ఆ సంస్థలకు రాగి వీరాచారికి ఎలాంటి సంబంధం లేదని జోసెఫ్‌ కురియన్‌, జాన్‌ సుబ్బారెడ్డి తెలిపారు. కోర్టు తీర్పును జీర్ణించుకోలేని వీరాచారి అతడి అనుచరులు దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

రమణీయం.. మహిక నాట్యం

గన్‌ఫౌండ్రీ: శాస్త్రీయ సంగీత నాట్య కళలు భారతదేశ సంపద అని లోక్‌సభ సభ్యురాలు డి.పురందేశ్వరీ అన్నారు. రవీంద్రభారతిలో దీపాంజలి కూచిపూడి శిక్షణాలయం ఆధ్వర్యంలో ప్రముఖ నృత్య గురువు దీపికారెడ్డి శిష్యురాలు పి.మహిక కూచిపూడి నాట్య రంగ ప్రవేశం కనుల పండువగా సాగింది. వివిధ అంశాలపై చక్కటి హావాభావాలతో సాగిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆమె మాట్లాడుతూ..శాస్త్రీయ సంగీత కళలను వ్యాప్తి చేస్తున్న శిక్షణాలయాలను కొనియాడారు. అనంతరం నృత్యగురువు దీపికారెడ్డిని అభినందించారు. విశ్రాంత డీజీపీ ఏబీ వెంకటేశ్వర్‌రావు, సినీ నటి ఝాన్సీ, నాట్య ప్రియులు పాల్గొన్నారు.

గురువులను గౌరవించుకోవాలి

గన్‌ఫౌండ్రీ: గురువులను గౌరవించడం మన సంస్కృతి అని తెలంగాణ రాష్ట్ర పోలీస్‌ హౌసింగ్‌ కార్పొరేషన్‌ మాజీ చైర్మన్‌ దామోదర్‌ గుప్తా అన్నారు. ఆదివారం రవీంద్రభారతిలో జై జవాన్‌, జై కిసాన్‌, జై కళాకార్‌ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ, అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గురువులకు కంకణధారణ మహోత్సవాన్ని అందజేశారు. అంతకు ముందు చిన్నారుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్‌ అధికారి సుబ్రహ్మణ్యం, సినీనటి దివ్యవాణి, డాక్టర్‌ నాగుల సత్యం గౌడ్‌, బీసీ వెల్ఫేర్‌ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి అనిల్‌గౌడ్‌, నృత్య గురువు డాక్టర్‌ చలపతి శాస్త్రి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కేవీ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్‌ నవీన్‌కుమార్‌కు ఐఈటీఈ జాతీయ అవార్డు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇన్‌ఫ్రా అండ్‌ ఎస్టేట్‌ విభాగం డైరెక్టర్‌ ప్రొఫెసర్‌ పెరుమాళ్ల నవీన్‌ కుమార్‌కు ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది. ప్రొఫెసర్‌ కె.శ్రీనివాసన్‌ మెమోరియల్‌ ఐఈటీఈ జాతీయ అవార్డు–2024ను ఆయన ఆదివారం అందుకున్నారు. భోపాల్‌లోని ఐఈఎస్‌ఈ యూనివర్సిటీలో ఆదివారం జరిగిన 67వ వార్షిక ఐఈటీఈ టెక్నికల్‌ కన్వెన్షన్‌లో ప్రొఫెసర్‌ నవీన్‌కుమార్‌కు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఎలక్ట్రానిక్స్‌, కమ్యూనికేషన్‌ ఇంజినీరింగ్‌ రంగంలో బోధనలు, పరిశోధనల ఆవిష్కరణల రంగంలో నవీన్‌కుమార్‌ 120కి పైగా పరిశోధనలు చేసి, పత్రాలను ప్రచురించారు. ఇందుకోసం ఆయనకు ఈ అవార్డును ప్రదానం చేసినట్టు ఐఈటీఈ జాతీయ అవార్డు–2024 కమిటీ ప్రతినిధులు ప్రకటించారు.

బీరప్ప, కురుమ కుల చరిత్ర పుస్తకాల ఆవిష్కరణ

బంజారాహిల్స్‌: బీరప్ప, కురుమ కుల చరిత్ర పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం వ్యవస్థాపకుడు ముత్త సంపత్‌కురుమ, కార్యనిర్వాహక అధ్యక్షుడు రమేశ్‌కురుమ, కరీంనగర్‌ జడ్పీ మాజీ చైర్‌పర్సన్‌ తుల ఉమ తదితరుల సమక్షంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సంచార వర్గానికి చెందిన కురుమలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీ తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపాలని డిమాండ్‌ చేశారు.దాదాపు 11 డిమాండ్ల సాధనకు కలసికట్టుగా పోరాడాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో కురుమ సంఘాల నాయకులు శ్యాంకురుమ, రవి కుమార్‌, ఎగ్గే మహేందర్‌, బెల్లం మాధవి, వంశీ కురుమ, పాండు, నర్రి స్వామి, శ్రీనివాస్‌, తెలంగాణ ఒగ్గు బీర్ల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ధర్మయ్య ఒగ్గు, పృథ్వీరాజ్‌యాదవ్‌, విఠల్‌, బీరప్ప పుస్తక రచయిత నాగేషు పాల్గొన్నారు.

దసరాలోపు లెక్చరర్ల నియామకం పూర్తి చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ: ఇంటర్మీడియట్‌ బోర్డు వ్యవస్థను ప్రగతిపథంలో నడిపించడంలో తాము సంపూర్ణ సహకారం అందిస్తామని మెరిట్‌రిఫికేషన్‌కు ఎంపికైన జూనియర్‌ లెక్చరర్ల అభ్యర్థులు ప్రకటించారు. ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్‌ కళాశాల కేంద్రంగా వారి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మెరిట్‌ లిస్టు వెరిఫికేషన్‌ జూనియర్‌ లెక్చరర్ల అభ్యర్థులు మాట్లాడుతూ.. 15 ఏళ్ల అనంతరం జూనియర్‌ లెక్చరర్ల నియామకాలకు నోటిఫికేషన్‌ ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీజీపీసీ చైర్మన్‌ మహేందర్‌ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా 1392 పోస్టులకు టీజీపీఎస్సీ ద్వారా నియామక పక్రియ చేపట్టడాన్ని వారు అభినందించారు. పీజీ పూర్తిచేసి లెక్చరర్ల వెరిఫికేషన్‌కు ఎంపికై ఉన్న అభ్యర్థులు నియామకంలో జాప్యం ఫలితంగా పీహెచ్‌డీ వంటి ఉన్నత విద్యలు పూర్తి చేశారని వారు చెప్పారు. నియామక ప్రక్రియను ఈ దసరాలోపు ఫైనల్‌ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

గాంధీభవన్‌కు కాంగ్రెస్‌ శ్రేణులు

ముషీరాబాద్‌: తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేష్‌కుమార్‌గౌడ్‌ గాంధీభవన్‌లో ఆదివారం సాయంత్రం బాధ్యతల స్వీకరించారు. ఈ వేడుకకు ముషీరాబాద్‌ నియోజకవర్గం నుంచి ఏఐసీసీ ఫిషర్‌మెన్‌ సెల్‌ కార్యదర్శి బిజ్జి శత్రు ఆధ్వర్యంలో నాయకులు భారీగా తరలివెళ్లారు.


మహేష్‌కుమార్‌గౌడ్‌ సభకు భారీగా తరలివెళ్తున్న కాంగ్రెస్‌ నేతలు

విశ్వకర్మ యజ్ఞమహోత్సవ పోస్టర్‌ ఆవిష్కరణ

మన్సూరాబాద్‌: విశ్వకర్మ స్వర్ణకార సంఘం, హయత్‌నగర్‌ ఆధ్వర్యంలో హయత్‌నగర్‌ వినాయకనగర్‌కాలనీలోని కమ్యూనిటీహాల్‌లో ఈ నెల 17న విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ యజ్ఞమహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం గౌరవ అధ్యక్షుడు రాగఫణి సతీష్‌చారి, ముఖ్య సలహాదారుడు పెరికేటి నాగరాజుచారి తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌ పోస్టర్‌ను ఆదివారం వినాయకనగర్‌కాలనీలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. హయత్‌నగర్‌, అబ్దుల్లాపూర్‌మెట్‌ మండలాల పరిధిలోని విశ్వకర్మ, స్వర్ణకార కుటుంబ సభ్యులు హాజరై యజ్ఞ మహోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి సంతోష్‌చారి, కోశాధికారి కేశవచారి,యజ్ఞమహోత్సవ కమిటీ అధ్యక్షుడు యాదగిరిచారి, ప్రవీణ్‌చారి పాల్గొన్నారు.



మెట్రోస్టేషన్‌ వద్ద పార్కింగ్‌ ఫీజును ఎత్తివేయాలి

ఉప్పల్‌: నాగోల్‌, మియాపూర్‌ మెట్రోస్టేషన్ల వద్ద ఉచిత పార్కింగ్‌ను కొనసాగించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనకు సిద్ధమవుతున్నట్లు పీవైఎల్‌, డీవైఎఫ్‌ఐ, ప్రయాణికులు హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం నాగోల్‌ మెట్రో స్టేషన్‌ వద్ద ప్లకార్డులు ప్రదర్శించి ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని పార్కింగ్‌ వసూలు చేయడం సరికాదని దుయ్యబట్టారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు చొరవ తీసుకుని నగరంలోని మెట్రో స్టేషన్ల వద్ద ఉచిత పార్కింగ్‌ వసతిని కల్పించాలని డిమాండ్‌ చేశారు. నాయకులు కె.ఎస్‌ ప్రదీప్‌, అనగంటి వెంకటేష్‌, రవికుమార్‌, కృష్ణ, ఎండీ జావిద్‌ తదితరులు పాల్గొన్నారు.

‘అధ్యాపక వృత్తి ఎంతో పవిత్రమైంది’

గోల్కొండ: అధ్యాపక వృత్తి ఎంతో పవిత్రమైన వృత్తి అని గోల్కొండ డివిజన్‌ ఏసీపీ సయ్యద్‌ ఫయాజ్‌ అన్నారు. గోల్కొండ బీజేఆర్‌ ప్రభుత్వ బాలిక జూనియర్‌ కళాశాల ప్రిన్సిపాల్‌ జి.మాధవిని సన్మానించారు. ఉత్తమ అధ్యాపకురాలిగా ఎంపికై న సందర్భంగా వీనస్‌ హైస్కూల్‌ ఆడిటోరియంలో ఆమెకు శాలువా కప్పి మెమొంటో అందించారు. పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు బొమ్మల శ్రీకాంత్‌చారి, సలహాదారు బి.సాయిబాబాచారితో పాటు ప్రముఖ వైద్యుడు డాక్టర్‌ మహ్మద్‌ మజహరుల్లా, వీనస్‌ విద్యా సంస్థల చైర్మన్‌ మహ్మద్‌ హిదాయత్‌ అలీఖాన్‌ తదితరులున్నారు.

‘సుప్రభాతం’ నాటక ప్రదర్శన

మల్లాపూర్‌: రవి అండ్‌ రవి ఆర్ట్స్‌ అసోసియేషన్‌ 66 వార్షికోత్సవం సందర్భంగా రక్త కన్నీరు నాగభూషణం బిరుదు గ్రహీత, దర్శకుడు మాడుగుల కృష్ణమోహన్‌ రచించిన ‘సుప్రభాతం’ నాటికను ఆదివారం మల్లాపూర్‌లో రేణుక ఎల్లమ్మ, ఆంజనేయస్వామి దేవాలయం వద్ద 1249 నాటికను ప్రదర్శించారు. నటుడు కృష్ణ మోహన్‌, నటీమణి మనుప్రియ, సహాయనటులు రమేష్‌గౌడ్‌, జంగయ్యగౌడ్‌, సత్యనారాయణ,ఫణీందర్‌, సాయిపవన్‌ తదితరులున్నారు.

హిందూ ధర్మ రక్షణే ఎజెండాగా ముందుకు సాగాలి

చంచల్‌గూడ: ఆంక్షల పేరుతో హిందువుల పండుగలను అడ్డుకోవడం గత, ప్రస్తుత ప్రభుత్వానికి అలవాటుగా మారిందని బీజేపీ జాతీయ కౌన్సిల్‌ సభ్యుడు, శ్రద్ధాబాద్‌ ప్రాంత గణేష్‌ ఉత్సవ సమితి నాయకుడు సహదేవ్‌యాదవ్‌ ఆరోపించారు. ఆదివారం కుర్మగూడలో జరిగిన గణేష్‌ మండప నిర్వాహకుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. హైందవ ధర్మ రక్షణకు శ్రద్ధాబాద్‌ ప్రాంతం స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వాలు మారినా రాష్ట్రంలో హిందూ పండుగలు, ఉత్సవాల పట్ల అనచివేత ధోరణి కొనసాగుతుందన్నారు. పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు హిందూ ధర్మ రక్షణే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగాలన్నారు. నిమజ్జన ఉత్సవానికి అవసరమయ్యే వాహనాలను ఉత్సవ సమితి సమకూరుస్తుందని భారీ వాహనాల కోసం నిర్వాహకులు హైవేల వెంటపడి ప్రమాదాలకు గురికావద్దన్నారు. ఊరేగింపులను సకాలంలో ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్‌ సుభాష్‌చందర్‌జీ, భాగ్యనగర్‌, శ్రద్ధాబాద్‌ గణేష్‌ ఉత్సవ సమితి నాయకులు జగన్నాథం, రాచూరి మల్లేషం, బర్ల శ్రవణ్‌కుమార్‌, నిరంజన్‌యాదవ్‌ పాల్గొన్నారు.

కేంద్రమంత్రికి ప్రత్యేక జిల్లా వినతిపత్రం

సికింద్రాబాద్‌: సికింద్రాబాద్‌ను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలన్న లక్ష్యానికి తనవంతు మద్దతు ఉంటుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ అన్నారు. లష్కర్‌ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌ గౌడ్‌ నేతృత్వంలో సాధన సమితి ప్రతినిధి బృందం బండి సంజయ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ప్రత్యేక పరిస్థితుల కారణంతో సికింద్రాబాద్‌ జిల్లా ఏర్పాటును పాలకులు విస్మరించిన విషయాన్ని మంత్రికి వివరించారు. ఫలితంగా సికింద్రాబాద్‌ ప్రాంత ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు, ఈ ప్రాంతానికి జరుగుతున్న నష్టాన్ని సమితి సభ్యులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన కేంద్ర మంత్రి ప్రత్యేక జిల్లా ఏర్పాటుకు తనవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్టు పవన్‌కుమార్‌ గౌడ్‌ తెలిపారు.ఈ కార్యక్రమంలో లష్కర్‌ సమితి ప్రధాన కార్యదర్శి సాదం బాలరాజ్‌ యాదవ్‌, ప్రతినిధులు శైలేందర్‌, మిట్టపల్లి బాబురావు, కృష్ణముదిరాజ్‌, శ్రీకాంత్‌రెడ్డి, అజీజ్‌, అశోక్‌చారి, హరి, సునీల్‌ ముదిరాజ్‌ పాల్గొన్నారు.

మండపం వద్ద వంట చేస్తుండగా వ్యక్తి మృతి

యాకుత్‌పురా: వినాయక మండపం వద్ద వంట చేస్తుండగా ఓ వ్యక్తి హఠాత్తుగా కిందపడి మృతి చెందాడు. ఆదివారం కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..మెదక్‌ సంగారెడ్డి అల్లాదుర్గంకు చెందిన మసాన రమేష్‌ (51) కొన్నేళ్ల క్రితం నగరానికి వచ్చి సుల్తాన్‌షాహి ప్రాంతంలో ఉంటున్నాడు. రమేష్‌కు భార్య రుక్మిణి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. గణేష్‌ ఉత్సవాల సందర్భంగా మెహదీపట్నంలోని ఓ షాపింగ్‌మాల్‌ వారు ఏర్పాటు చేసిన వినాయ మండపం వద్ద ఈనెల 13న వంట చేస్తుండగా హఠాత్తుగా కింద పడి పోయాడు. వెంటనే మైత్రి ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి బ్రెయిన్‌డెడ్‌తో మృతిచెందినట్లు తెలిపారు. ఇటీవల తన కుతూరు వివాహం నిశ్చయమై ఏర్పాట్లు చేస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. శనివారం కందికల్‌ గేట్‌ హిందూ శ్మశాన వాటికలో రమేష్‌ అంత్యక్రియలు నిర్వహించారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

ఆర్య ప్రతినిధి సభ ప్రధాన్‌ విఠల్‌రావు ఆర్య

కాచిగూడ: హైదరాబాద్‌ సంస్థాన విమోచన దినోత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లని ఆర్య ప్రతినిధి సభ ప్రధాన్‌ విఠల్‌రావు ఆర్య అన్నారు. ఆర్య ప్రతినిధి సభ ఆంధ్రప్రదేశ్‌–తెలంగాణ ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడలోని పండిట్‌ నరేంద్రభవన్‌లో హైదరాబాద్‌ విమోచన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సత్కరించి అభినందించారు. హైదరాబాద్‌ విమోచన ఉద్యమానికి సంబంధించి భారత ప్రభుత్వం జరిపిన ఆపరేషన్‌ పోలో, ఉద్యమ పోరాటాన్ని పలువురు వక్తలు వివరించారు. విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం సిగ్గుచేటని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి


హైదరాబాద్‌ విమోచన దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న విఠల్‌రావు ఆర్య

ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగఫలమే తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.

సర్దార్‌ పటేల్‌ చొరవతో స్వేచ్ఛా వాయువులు పీల్చాం..

కోట్లాది మంది భారతీయులు నిరంతర పోరాటం,అసమాన త్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యం లభించిందని పేర్కొన్నారు. ఆ సమయంలో తెలంగాణ ప్రజలు తమవంతు పాత్ర పోషించారని గుర్తు చేశారు. అదే సమయంలో నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోతున్న రాజ్యంలో హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని చెప్పారు. అప్పటి హోంమంత్రి సర్దార్‌ వల్లభాయ్‌ పటేల్‌ చొరవ చూపి భారత భద్రత బలగాలను హైదరాబాద్‌ సంస్థానానికి పంపి పోలీసు చర్యతో విముక్తి కల్పించారని గుర్తు చేశారు. సర్దార్‌ పటేల్‌ చొరవతోనే స్వేచ్ఛా వాయువులు పీల్చామని అన్నారు.

మహారాష్ట్ర, కర్ణాటకలో అధికారికంగా వేడుకలు

హైదరాబాద్‌ సంస్థానంలో ఉన్న కొన్ని ప్రాంతాలు మహారాష్ట్ర, కర్ణాటకలలో విలీనమయ్యాయని అన్నారు. కానీ అక్కడ అధికారికంగా వేడుకలను నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో అల్వాల దేవేందర్‌ రెడ్డి, హరికిషన్‌ వేదాలంకార్‌, అచార్య విద్యానంద్‌, డాక్టర్‌ వసుదా శాస్త్రీ, ఠాకూర్‌ లక్ష్మణ్‌ సింగ్‌ పాల్గొన్నారు.

‘డబుల్‌’ ఇళ్ల కోర్టు వివాదాలు పరిష్కరించాలి

చాదర్‌ఘాట్‌: మంఖాల్‌–2 డబుల్‌ బెడ్రూమ్‌ సముదాయంలో తమకు ఇళ్లు కేటాయించాలని, కోర్టులో వివాదం త్వరగా పరిష్కారం అయ్యేలా ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని మంఖాల్‌–2 డిగ్నిటీ హౌస్‌ వెల్ఫేర్‌ అసోషియేషన్‌ గౌరవ అధ్యక్షుడు ఖాజా అన్నారు. ఆదివారం నిర్వహించిన మంఖాల్‌–2 డిగ్నిటీ హౌస్‌ వెల్ఫేర్‌ అసోషియేషన్‌ సభ్యుల సమావేశంలో ఖాజా మాట్లాడుతూ.. కోర్టు వివాదాన్ని త్వరగా పరిష్కరం చేసే విధంగా ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించడం లేదన్నారు. కోర్టులో వివాదం కారణంగా ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించడం లేదని వాపోయారు. రెవెన్యూ అధికారులు కేసును పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం లేదని, దీంతో మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉందన్నారు. హైకోర్టులో సింగిల్‌ బెంచ్‌ పై ఉన్న కేసును డబుల్‌ బెంచ్‌పై తీసుకెళ్లేందుకు లబ్ధిదారులు అందరూ ఏకమై న్యాయవాదిని సంప్రదించాలని పిలుపునిచ్చారు.